బోధన్‌లో పీడీఎస్ బియ్యం పట్టివేత

పీడీఎస్ బియ్యాన్ని సీజ్ చేసి, ఇంటి యజమానిని అదుపులోకి తీసుకున్న టాస్క్‌ఫోర్స్ అధికారులు

శక్కర్‌నగర్, మార్చి 5: బోధన్ పట్టణంలోని ఆచన్‌పల్లిలో ఓ ఇంట్లో గురువారం సాయంత్రం టాస్క్‌ఫోర్స్ అధికారులు దాడి చేశారు. నిజామాబాద్ ఇన్‌చార్జి సీపీ సింధూ శర్మ ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ అంజయ్య, సిబ్బందితో కలిసి చర్చి వెనుక ఉన్న ఓ ఇంట్లో తనిఖీలు నిర్వహించి సుమారు 2.5 టన్నుల పీడీఎస్ బియ్యాన్ని సీజ్ చేశారు. ఇంటి యజమానిని అదుపులోకి తీసుకుని బోధన్ పట్టణ పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. ఈ సంఘటనలో సంబంధిత అధికారులు ఫిర్యాదు చేయాల్సి ఉందని పట్టణ సీఐ వెంకట నారాయణ తెలిపారు. పట్టుకున్న పీడీఎస్ బియ్యం విలువ కనీసం రూ.80 వేలు ఉంటుందని అధికారులు వెల్లడించారు.

సిర్పూర్ గ్రామ శివారులో..

ఖలీల్‌వాడీ(మోపాల్), మార్చి 6: వర్ని మండలం హుమ్నాపూర్ గ్రామానికి చెందిన భాజ మహేశ్ మోపాల్ మండలంలోని పలు గ్రామాల నుంచి 2.31 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం సేకరించాడు. వాటిని బైక్‌పై గురువారం తరలిస్తుండగా సివిల్ సప్లై అధికారులు సిర్పూర్ గ్రామ శివారులో పట్టుకున్నారు. పోలీస్‌స్టేషన్‌లో అప్పగించగా.. ఎస్సై యాదగిరి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

పాఠశాల తనిఖీ

సిరికొండ, మార్చి 6: మండలంలోని చిన్నవాల్గోట్ ప్రాథమిక పాఠశాలను తహసీల్దార్ రవీందర్‌రావు గురువారం తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులకు సూచించారు. పాఠశాల పరిసరాలు శుభ్రంగా ఉండాలన్నారు. అనంతరం పాఠశాల రికార్డులను తనిఖీ చేశారు. వచ్చే విద్యా సంవత్సరంలో విద్యార్థుల సంఖ్య పెరిగేలా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు.

రోడ్డు మూసివేత

వినాయక్‌నగర్, మార్చి 6: బస్టాండ్ వెనుక నుంచి, కవితా కాంప్లెక్స్ వైపు నుంచి వాహనాలు డైరెక్టుగా ఖలీల్‌వాడీలోకి వెళ్లే మార్గాన్ని పోలీసులు గురువారం మూసివేశారు. ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతుండడంతో అటుగా వచ్చే వాహనాలు తిలక్‌గార్డెన్ వద్ద యూటర్న్ తీసుకొని వచ్చి ఖలీల్‌వాడీలోకి వెళ్లేలా ఏర్పాటు చేశారు. వాహనాల రద్దీని దృష్టిలో పెట్టుకొని ట్రాఫిక్ పోలీసులు ఈ ఏర్పాట్లు చేశారు.

చందూర్ హైస్కూల్‌కు పోడియం వితరణ

చందూర్, మార్చి 6: చందూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2000–2001 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు పాఠశాలకు పోడియం బహూకరించారు. పోడియాన్ని పాఠశాల ఉపాధ్యాయులకు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాఠశాల అభివృద్ధికి తమవంతు సహాయం చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

వైస్‌ప్రిన్సిపాల్‌గా లక్ష్మణ్ చక్రవర్తి

డిచ్‌పల్లి, మార్చి 6: టీయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వైస్‌ప్రిన్సిపాల్‌గా డాక్టర్ సీహెచ్ లక్ష్మణ్ చక్రవర్తిని నియమిస్తూ వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ యాదగిరిరావు ఉత్తర్వులు అందజేశారు. ఆయన ప్రస్తుతం టీయూ తెలుగు విభాగాధిపతిగా విధులు నిర్వహిస్తున్నారు.

కంప్యూటర్ సైన్స్‌కు సంపత్‌కుమార్ నియామకం..

తెలంగాణ యూనివర్సిటీ డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ సైన్సెస్, కంప్యూటర్ సైన్స్‌కు ఆచార్య కె.సంపత్‌కుమార్‌ను నియమిస్తూ వీసీ యాదగిరిరావు గురువారం నియామకపు ఉత్తర్వులు అందించారు. సంపత్‌కుమార్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్టాటిస్టిక్స్‌లో ప్రొఫెసర్‌గా కొనసాగుతున్నారు. తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ టి.యాదగిరిరావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యాదగిరికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజల ఆకాంక్షల మేరకు న్యాయసేవాధికార సంస్థ విధులు

వినాయక్‌నగర్, మార్చి 6: ప్రజల ఆకాంక్షల మేరకు న్యాయ సేవాధికార సంస్థ విధులు నిర్వహిస్తున్నదని, జనాల హితం కోసం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల అన్నారు. శనివారం నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ నేపథ్యంలో నగరంలోని న్యాయ సేవా సదన్‌లో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి పద్మావతితో కలిసి ఆమె మాట్లాడారు. ప్రజలందరికీ న్యాయ విజ్ఞానాన్ని అందించేందుకు సంస్థ తనవంతు కృషి చేస్తున్నదని తెలిపారు. పోక్సో, క్రిమినల్ కేసుల్లో బాధితులకు ఆర్థికంగా అండగా నిలిచినట్లు పేర్కొన్నారు. హత్య కేసుల్లో తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులకు ఆర్థిక పరిహారం అందించి, వారి భవిష్యత్తుకు పునాధిని ఏర్పాటుచేసినట్లు

మాట్లాడుతున్న జిల్లా జడ్జి సునీత కుంచాల

చెప్పారు. బాలికల ఆత్మరక్షణకు శిక్షణ ఇప్పించినట్లు తెలిపారు. రాజీ పడదగిన క్రిమినల్ సివిల్ కేసులను వీలైనంత వరకు జాతీయ లోక్ అదాలత్‌లో పరిష్కరించేలా కృషి చేస్తున్నామన్నారు. జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని కోరారు.

ప్రమాదవశాత్తు చెరువులో పడి మహిళ మృతి

సిరికొండ, మార్చి 6: ప్రమాదవశాత్తు చెరువులో పడి మహిళ మృతిచెందిన ఘటన సిరికొండలో గురువారం వెలుగుచూసింది. ఎస్సై ఎల్.రామ్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నెల్లూరు జిల్లా గంగులవారి సారుపల్లి గ్రామానికి చెందిన బొంతల పూజ – తిన్నవెల్లి అశోక్‌కుమార్ సిరికొండలో నివసిస్తున్నారు. అశోక్‌కుమార్ సిరికొండలోని వాల్గోట్ గంగారాం వద్ద మేస్త్రీ పనిచేస్తున్నాడు. పూజ తన తల్లిగారి ఇంటికి అని మంగళవారం ఇంట్లో నుంచి బయల్దేరి వెళ్లింది. అశోక్ వాళ్ల మామకు ఫోన్ చేసి అడుగగా.. ఆమె రాలేదని చెప్పాడు. గురువారం ఉదయం పూజ మృతదేహం సిరికొండ శివారులోని ఎల్లమ్మ చెరువులో లభించింది. కాలకృత్యాలు తీర్చుకోవడానికి చెరువు వద్దకు వెళ్లి, ప్రమాదవశాత్తు అందులో పడి మృతిచెంది ఉంటుందని కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నిషేధిత మత్తు పదార్థాల దహనం

జక్రాన్‌పల్లి, మార్చి 6: ఆర్మూర్ పరిధిలోని ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్లలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు చేసిన దాడిలో పట్టుబడిన నిషేధిత మత్తు పదార్థాలను బుధవారం రాత్రి దహనం చేశారు. మండలంలోని పడకల్ శివారులోని శ్రీ మెడికేర్ సర్వీసెస్‌లో దహనం చేసినట్లు ఆర్మూర్ ఎక్సైజ్ సీఐ స్టివెన్‌సన్ గురువారం తెలిపారు. డ్రగ్స్ డిస్పోజబుల్ కమిటీ, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ వి.సోమిరెడ్డి ఆదేశాల మేరకు శ్రీ మెడికేర్ సర్వీసెస్‌లో ఆర్మూర్ ఎక్సైజ్ పరిధిలో 11 ఎన్‌డీపీఎస్ పాత కేసుల్లో పట్టుబడిన రూ.2,60,41,650ల విలువైన 31.746 కిలోల ఎండు గంజాయి, 25.2 కిలోల ఆల్ప్రాజోలం, 96లీటర్ల హషిస్ ఆయిల్ దహనం చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎక్సైజ్ స్బింది పాల్గొన్నారు.

మత్తు పదార్థాలను చూపుతున్న పోలీసులు

మహిళల సమగ్ర అభివృద్ధే దేశాభివృద్ధికి మూలం

- టీయూ వైస్ చాన్స్‌లర్ యాదగిరిరావు
- తెలంగాణ వర్సిటీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

డిచ్‌పల్లి, మార్చి 6: మహిళల సమగ్ర అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యమని తెలంగాణ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ టి.యాదగిరిరావు అన్నారు. టీయూ ఉమెన్ సెల్ డైరెక్టర్ డాక్టర్ భ్రమరాంబిక అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని వర్సిటీలో గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా వీసీ హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నేషనల్ ఉమెన్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంతో మహిళల ఆరోగ్యం, సంక్షేమం, సామాజిక భద్రత పెరిగిందని తెలిపారు. శాస్త్ర, సాంకేతిక రంగాలతోపాటు పరిపాలన రంగంలో ప్రపంచం గుర్తించేలా మహిళలు కొనసాగడం దేశానికే గర్వకారణమన్నారు. రిజిస్ట్రార్ యాదగిరి మాట్లాడుతూ.. స్త్రీ, పురుషుల సంపూర్ణ సహకారంతోనే దేశం ముందుకు సాగుతుందన్నారు. జిల్లా లీగల్ సెల్ సర్వీసెస్ అథారిటీ సీనియర్ జడ్జి పద్మావతి మాట్లాడుతూ.. మహిళలకు అన్ని విషయాలపై అవగాహన అవసరం అన్నారు. సైబర్ నేరాలకు గురికాకుండా మహిళలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రవీణ్ మామిడాల, విద్యావర్ధిణి, అరుణ, లావణ్య, ఆరతి, అపర్ణ, శిరీష, నందిని, నీలిమ, శాంతాబాయి, కిరణ్మయి, ప్రసన్నారాణి, ప్రవంతి తదితరులు పాల్గొన్నారు. సీనియర్ జడ్జి పద్మావతికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

మాట్లాడుతున్న టీయూ వీసీ యాదగిరిరావు

ట్రాఫిక్ పోలీసులు ధ్వంసం చేయిస్తున్న సైలెన్సర్లు

శబ్ద కాలుష్యంపై పోలీసుల స్పెషల్ డ్రైవ్

240 సైలెన్సర్లు ధ్వంసం

వినాయక్‌నగర్, మార్చి 6: నగరంలో శబ్ద కాలుష్యం నియంత్రించేందుకు పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు. ఈ మేరకు నగరంలో కొన్ని రోజులుగా ట్రాఫిక్ ఏసీపీ నారాయణ, సీఐ ప్రసాద్ ఆధ్వర్యంలో సిబ్బంది నగరంలోని పలు ప్రాంతాల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ద్విచక్ర వాహనాలు భారీ శబ్దం చేసేలా ఏర్పాటు చేసుకున్న సైలెన్సర్లను తొలగించారు. సుమారు 240 స్వాధీనం చేసుకున్నారు. వాటిని నగరంలోని ధర్నా చౌక్ వద్ద గురువారం రోడ్డుపై ఉంచి రోడ్డు రోలర్ సహాయంతో ధ్వంసం చేశారు. సౌండ్ పొల్యూషన్ సృష్టించే వాహనాలు సీజ్ చేయడంతో పాటు వాహనదారులపై కేసులు నమోదు చేస్తామని ఏసీపీ హెచ్చరించారు. కంపెనీ సైలెన్సర్లను తొలగించి, భారీ శబ్దం చేసే సైలెన్సర్లను బిగించే మెకానిక్‌లపై కూడా చర్యలు తప్పవన్నారు.

నేడు రక్తదాన శిబిరం

ఖలీల్‌వాడి, మార్చి 6: బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు అభిలాష్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించనున్న ఈ శిబిరంలో పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

డిచ్‌పల్లి, మార్చి 6: మండలంలోని ఘన్‌పూర్ గ్రామంలో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ షాదుల్లా గురువారం ప్రారంభించారు. మాజీ ఎంపీటీసీ సవితా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ సిలిండర్ లీకై ఇంట్లో మంటలు

వినాయక్‌నగర్, మార్చి 6: గ్యాస్ సిలిండర్ లీకై ఇంట్లో మంటలు చెలరేగిన ఘటన వినాయక్‌నగర్‌లో గురువారం చోటుచేసుకున్నది. తెలంగాణ తల్లి విగ్రహం ఏరియాలో నివసించే నంద్ ఇంట్లో గ్యాస్ సిలిండర్ లీకైనట్లు గమనించకుండా స్టా వెలిగించాడు. వెంటనే మంటలు వ్యాపించి అతడికి గాయాలయ్యాయి. ఇంట్లోని బట్టలు, ఇతర వస్తువులు కాలిపోయాయి. స్థానికుల సమాచారంతో అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకొని మంటలను అదుపు చేశారు. క్షతగాత్రుడిని దవాఖానకు తరలించారు.

ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించాలి

మోర్తాడ్, మార్చి6: ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించాలని కమ్మర్‌పల్లి ఎంపీడీవో రాజశ్రీనివాస్ సూచించారు. కమ్మర్‌పల్లి మండలం నాగాపూర్‌లో గురువారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను కలిసి మాట్లాడారు. ఎంపికైన వారు పనులు వెంటనే ప్రారంభించాలని సూచించారు. ఎంపీడీవో వెంట కార్యదర్శి స్వప్న ఉన్నారు.

సెకండియర్ పరీక్షకు 420మంది గైర్హాజరు

ఖలీల్‌వాడి, మార్చి 6: జిల్లావ్యాప్తంగా గురువారం నిర్వహించిన ఇంటర్మీడియెట్ సెకండియర్ పరీక్షకు 420మంది గైర్హాజరైనట్లు జిల్లా ఇంటర్ విద్యాధికారి రవికుమార్ తెలిపారు. మొత్తం 15,923మందికి 16,343మంది హాజరైనట్లు పేర్కొన్నారు. ఖిల్లా బాలుర జూనియర్ కాలేజీలో ఓ విద్యార్థి కాపీయింగ్‌కు పాల్పడుతుండగా ఫ్లయింగ్ స్క్వాడ్ పట్టుకొని మాల్ ప్రాక్టీస్ కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

స్కానింగ్ సెంటర్లలో టాస్క్ ఫోర్స్ తనిఖీలు

ఖలీల్‌వాడి, మార్చి 6: నగరంలోని పలు దవాఖానల్లో స్పెల్ టాస్క్ ఫోర్స్ బృందం గురువారం తనిఖీలు చేపట్టింది. నిజామాబాద్‌లోని మనోరమ, మెడికవర్ దవాఖానలో అరుగురు సభ్యులు తనిఖీ చేశారని డీఎంహెచ్‌వో రాజశ్రీ తెలిపారు. స్కానింగ్ మిషన్లు రిజిష్టర్ చేసుకోవాలని తెలిపారు. గర్భిణి అనుమతి, వైద్యుల సంతకం గుర్తింపు కార్డుతోనే స్కానింగ్ తీయాలన్నారు. అనుమతి లేకుండా స్కానింగ్ సెంటర్లు నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

వాహనాలు పాక్షికంగా ధ్వంసం

వినాయక్‌నగర్, మార్చి 6: నగర శివారులోని ముబారక్‌నగర్ వద్ద ఆర్టీసీ బస్సు డ్రైవర్ గురువారం సడెన్‌గా బ్రేక్ వేశాడు. దీంతో వెనుక నుంచి వస్తున్న ఓ ప్రైవేటు స్కూల్ బస్సు, కారు ఢీకొన్నాయి. ప్రమాదంలో వాహనాలు పాక్షికంగా ధ్వంసం అయినట్లు స్థానికులు తెలిపారు.

ఆర్టీసీ బస్సు ఢీ.. ఒకరి మృతి

మాక్లూర్, మార్చి6: 63వ నంబర్ జాతీయ రహదారిపై మండలంలోని గుత్ప వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందినట్లు ఎస్సై రాజశేఖర్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. రుద్రూర్ మండలం సులేమాన్‌నగర్‌కు చెందిన గవారె విఠల్ 63వ జాతీయ రహదారిపై ప్యాచ్ వర్క్ చేసేందుకు కూలీగా వచ్చాడు. మొత్తం ఆరుగురు కూలీలు పనులకు రాగా అందులో ఇద్దరు బీటీ (బ్లాక్‌తార్) ప్లాంట్‌కు వెళ్లారని, మరో నలుగురు రోడ్డు దాటుతున్నారు. అదే సమయంలో నిజామాబాద్ నుంచి ఆర్మూర్ వెళ్తున్న ఆర్టీసీ బస్సు వారిని ఢీకొట్టింది. దీంతో విఠల్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి కుమారుడు గవారె గణేశ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానకు తరలించి, ఆర్టీసీ బస్సును పోలీస్‌స్టేషన్‌కు తరలించామని ఎస్సై పేర్కొన్నారు.

కర్రతో దాడి.. కేసు నమోదు

నవీపేట, మార్చి 6: చెట్టు కొమ్మలు తన ఇంటిపైకి వచ్చాయని ఓ వ్యక్తి ఓ మహిళతో గొడవపడి ఒకరిపై కర్రతో దాడి చేసిన ఘటన మండలంలోని లింగాపూర్ గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. ఏఎస్సై మోహన్‌రెడ్డి కథనం ప్రకారం.. మండలంలోని లింగాపూర్ గ్రామంలో పల్లికొండ పెద్ద సాయిలు, కోరె గంగాధర్ ఇండ్లు పక్క పక్కకే ఉన్నాయి. వీరిద్దరి ఇండ్ల మధ్య కోరె రమేశ్ మొక్కలు నాటాడు. ఆ చెట్ల కొమ్మలు తన ఇంటిపైకి వచ్చాయంటూ రమేశ్ భార్యతో పెద్ద సాయిలు ఘర్షణకు దిగాడు. ఆ సమయంలో రమేశ్ ఇంటి వద్ద లేడు. గ్రామంలో కల్లు దుకాణంలో కల్లు అమ్ముతున్న రమేశ్ వద్దకు సాయిలు వెళ్లి 'నీ భార్య లక్ష్మి నాతో గొడవ పడింది' అంటూ రమేశ్‌తో ఘర్షణకు దిగాడు. మాటామాటా పెరగడంతో అక్కడే ఉన్న కర్రతో రమేశ్ తలపై సాయిలు దాడి చేసి గాయ పర్చాడు. గాయాల పాలైన రమేశ్‌ను చికిత్స నిమిత్తం జిల్లా ప్రభుత్వ దవాఖానకు తరలించారు. రమేశ్ ఫిర్యాదు మేరకు సాయిలుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై మోహన్‌రెడ్డి పేర్కొన్నారు.

నవీపేటలో బైక్ చోరీ

నవీపేట, మార్చి 6: మండల కేంద్రంలో మరో బైక్ చోరీకి గురైంది. ఏఎస్సై మోహన్‌రెడ్డి కథనం ప్రకారం.. బోధన్ మండలం ఊట్‌పల్లి గ్రామానికి చెందిన మాతంగి మహేందర్ ఫిబ్రవరి 24న మండల కేంద్రానికి పని నిమిత్తం వచ్చాడు. మండల కేంద్రంలోని పాత యూనియన్ బ్యాంక్ వద్ద బైకును పార్క్ చేసి పని నిమిత్తం నడుచుకుంటూ వెళ్లాడు. తిరిగి వచ్చేసరికి బైకు చోరీకి గురైంది. గురువారం బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై పేర్కొన్నారు. కొంత కాలంగా మండల కేంద్రంలో వరుసగా బైకులు చోరీకీ గురవుతున్నాయి. పోలీసులు స్పందించి దొంగలను పట్టుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

మహిళ ఆత్మహత్యాయత్నం

మాక్లూర్, మార్చి6: మండలంలోని మెట్‌పల్లి గ్రామానికి చెందిన వివాహిత దుంపల సాయమ్మ గురువారం ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం చేసినట్లు స్థానికులు తెలిపారు. ఇంట్లో గొడవల కారణంగా క్షణికావేశంతో ఇంట్లో కుటుంబ సభ్యుల ఎదుట సాయమ్మ ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పటించుకున్నది. దీంతో ఆమెకు 50 శాతం గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు మంటలను ఆర్పివేసి ఆమెను అంబులెన్స్‌లో జిల్లా ప్రభుత్వ దవాఖానకు తరలించారు. పోలీసులకు సమాచారం అందించామని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

బోధన్, మార్చి 6: విద్యార్థినులు సమాజంలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు, తమకున్న చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి పద్మావతి సూచించారు. గురువారం బోధన్ పట్టణంలోని ఎస్టీ కళాశాల బాలికల వసతిగృహాన్ని న్యాయసేవాధికార సంస్థ ప్రతినిధులు సందర్శించారు. అనంతరం వసతిగృహంలో విద్యార్థినుల కోసం వండిన వంటలను పరిశీలించారు. కార్యక్రమంలో రమణారెడ్డి, కల్యాణి, సుజాత పాల్గొన్నారు.

విద్యార్థినులకు భోజనం వడ్డిస్తున్న జిల్లా న్యాయసేవాధికార సంస్థ ప్రతినిధులు

PUBLIC NOTICE

General public are hereby informed that my client M/S Shriram Finance Ltd, Nizamabad Branch-II, Dist. Nizamabad agreed to accord Loan to **Borrower:** Ega Ramesh Reddy S/o Ega Ganga Reddy, Aged 50 Yrs, Occ:Business, R/o H.No.5-8/3/2, Borgam (P), Nizamabad mortgage of the schedule referred property of **Ega Ramesh Reddy & Ega Rajitha** (Co-Borrowers). The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

SCHEDULE PROPERTY-A

The Part of Open Plot No.62 (Towards Eastern side), As per Technical Layout Pattern No.74/2014/HRO/H1, being part of land comprised in Survey Nos. 191/ఇ, 189/P2, 176/P1, 175, 176/P2, 191/ఆ, 175 & 190/ఎ of Borgaon (P) Village shivar, measuring 33'X55'=201.66 Sq. Yards or 168.61 Sq.Mtrs situated at "Sai Ganganagar", Phase-IV, Block-3, Borgaon (P) Village, Mandal Mogupal, District Nizamabad, within the Grampanchayat limits of Borgaon (P) Village, the Registration Sub District and Registration District

Bounded as below: North:Plots of L.P.No.216/2013 / HRO /H1,South:33'-0'' Wide Road, East:Plot No.63, West:Remaining Part of Plot No.62

SCHEDULE PROPERTY-B

The existing RCC Roofed Residential House with Open place bearing New Grampanchayath Number (4-88) corresponding to Old Grampanchayath Number (5 8/3/2) situated at Borgaon (P) Village, Mandal Mogupal District, Nizamabad admeasuring total area 237.77 Sq. Yds or 198.80 Sq.Meters and RCC Roofed Plinth area 715.37 Sq. Feets, within the Grampanchayath Limits of Borgaon (P) Village, recently merged in the Municipal Corporation limits of Nizamabad, Registration Sub District Nizamabad and Registration District Nizamabad

Total Area (237.77) Sq. Yards., or (198.80) Sq.Meters.

RCC Roofed Plinth Area 715.37 Sq. Feets.,

Bounded as below:North:H.No.4-89/1 & 4-89/2 of Sri Govuri Srikanth & Sri Mahender,South:H.No.4-88/1 of Smt Sririkonda Kalyani,East:Road,West:H.No.4-89 of Smt E.Suvarna.

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhashnagar, Nizamabad, Cell:9848094409

నీటి సమస్యలు లేకుండా చూడాలి

ఆర్మూర్‌టౌన్, మార్చి6: పట్టణంలోని 1వ వార్డులో గురువారం చేపట్టిన బోరు మరమ్మతు పనులను మున్సిపల్ ప్రత్యేకాధికారి, అడిషనల్ కలెక్టర్ అంకిత్ పరిశీలించారు. వేసవి కాలం దృష్ట్యా పట్టణంలో నీటి సమస్య లేకుండా చర్యలు చేపట్టాలని కమిషనర్ రాజును ఆదేశించారు. పట్టణంలో ఎక్కడ నీటి సమస్యలు ఏర్పడినా వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఆయన వెంట అధికారులు, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ

బోధన్, మార్చి 6: మహిళలపై జరుగుతున్న దాడులు, పరువు హత్యలు, లైంగిక దాడులకు వ్యతిరేకంగా ఈ నెల 1వ తేదీ నుంచి 8వ తేదీ శనివారం వరకు అంతర్జాతీయ మహిళా పోరాట దినంగా పాటిస్తూ ప్రగతిశీల మహిళా సంఘం (పీవోడబ్ల్యూ) ఆధ్వర్యంలో సభలు, ప్రదర్శనలు నిర్వహిస్తున్నామని ఆసంఘం బోధన్ పట్టణ అధ్యక్షురాలు బి.నాగమణి అన్నారు. గురువారం పట్టణంలోని రాకాసిపేట్‌లో అంతర్జాతీయ మహిళా పోరాట దినం పోస్టర్లను ఆసంఘం నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆమె ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీవోడబ్ల్యూ నాయకులు రెహానా బేగం, ఆర్.లక్ష్మి, కె.పద్మ, యాదమ్మ, ఎస్.పోశవ్వ, ఆరుగొండ లత, సుజాత, కమల, బేతి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ దవాఖానకు ట్రామా కేర్ పరికరాలు

- మెర్సిడెస్-బెంజ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ భాగస్వామ్యంతో అందజేసిన సేవ్ లైఫ్ ఫౌండేషన్

ఆర్మూర్‌టౌన్, మార్చి6: పట్టణంలోని ప్రభుత్వ దవాఖానకు అధునాతన ట్రామాకేర్ వైద్య పరికరాలను సేవ్ లైఫ్ ఫౌండేషన్ సభ్యులు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా దవాఖాన సూపరింటెండెంట్ రవికుమార్ మాట్లాడుతూ మెర్సిడెస్–బెంజ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ భాగస్వామ్యంతో సేవ్‌లైఫ్ ఫౌండేషన్ సభ్యులు వీటిని అందజేసినట్లు తెలిపారు. వీటి సహకారంతో రోడ్డు ప్రమాదాల బారిన పడిన వారికి మెరుగైన వైద్యం అందేవరకు ప్రాణాపాయం నుంచి కాపాడవచ్చని అన్నారు. ఈ సంస్థ జాతీయ రహదారికి సమీపంలో ఉన్న దవాఖానలను ఎంచుకొని సుమారు రూ.15 లక్షల విలువైన అత్యవసర వైద్య పరికరాలను అందజేస్తున్నదని అన్నారు. అత్యంత ప్రమాదకర రహదారులను సురక్షిత కారిడార్లుగా మార్చాలనే లక్ష్యంతో ట్రామా కేర్ పరికరాలను అందజేస్తున్నట్లు తెలిపారు. దీంతో ప్రమాదాల బారిన పడిన వారికి మెరుగైన వైద్యం అందించేందుకు వీలవుతుందని అన్నారు. లైఫ్ ఫౌండేషన్ సభ్యులు డాక్టర్ పుష్పానంద్, డాక్టర్ నూర్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్మూర్ ప్రభుత్వ దవాఖానకు వైద్య పరికరాలు అందజేస్తున్న సేవ్ లైఫ్ ఫౌండేషన్ సభ్యులు

ప్రమాదాల బారిన పడిన వారికి మెరుగైన వైద్యం

పట్టణంలోని ప్రభుత్వ దవాఖానలో అత్యవసర చికిత్సకు అవసరమయ్యే ట్రామా కేర్ పరికరాలు ఇప్పటి వరకు లేకపోవడంతో రోగులను నిజామాబాద్ దవాఖానకు రిఫర్ చేశాం. ఇప్పుడు పరికరాలను సేవ్‌లైఫ్ ఫౌండేషన్ సభ్యులు అందజేశారు. ప్రమాదాల బారిన పడి గాయపడిన వారికి ఇక నుంచి ఆర్మూర్ దవాఖానలోనే మెరుగైన వైద్యం అందిస్తాం.

– రవి కుమార్, ప్రభుత్వ దవాఖాన సూపరింటెండెంట్

అందుబాటులో పేదలకు మెరుగైన వైద్య

పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే సేవ్ లైఫ్ ఫౌండేషన్ లక్ష్యం. సేవా కార్యక్రమాల్లో భాగంగా మా సంస్థ ఆధ్వర్యంలో ఆర్మూర్ ప్రభుత్వ దవాఖానకు సుమారు రూ.15 లక్షల విలువైన అత్యవసర వైద్య పరికరాలను అందజేశాం. రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర